క్లుప్తంగా

వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి అండగా నిలవాలి



వీరవాసరం మండల ఎమ్మార్పీఎస్ నాయకులతో గ్రంధి సాగర్ తదితరులు

వీరవాసరం: మండలంలోని ఎమ్మార్పీఎస్ నాయకులు ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌కు మద్దతు ప్రకటించడం ఆనందంగా ఉందని వైఎస్సార్ సీపీ మాజీ మండల కన్వీనర్ నేతల జ్ఞాన సుందర్రాజు మంగళవారం తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు వైఎస్సార్ సీపీ ఎప్పుడూ పెద్ద పీట వేస్తుందన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలా ముందుకు సాగిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌కు మనమంతా అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో గ్రంధి సాగర్, రిటైర్డు ఆర్టీవో నేతల ఆనందరాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు సంద్రమళ్ల శ్యాం బాబు, చుట్టుగుళ్ల శ్రీనివాస్, తానేటి నాగరాజు, పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే వైఎస్సార్ సీపీ ధ్యేయం



గొల్లవానితిప్పలో సంక్షేమ పథకాలు గురించి వివరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

భీమవరం అర్బన్: ప్రజా సంక్షేమమే వైఎస్సార్ సీపీ ధ్యేయమని పార్టీ సీనియర్ నాయకులు గుద్దటి వెంకట రామారావు, సర్పంచ్ చిల్లే వెంకటేష్ అన్నారు. భీమవరం మండలంలోని గొల్లవానతిప్పలో మంగళవారం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌కు మద్దతుగా ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జరగబోయే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వస్తున్న ఆదరణను తట్టుకోలేక ప్రతిపక్షాలు కావాలనే వైఎస్సార్ సీపీ ప్రభుత్వంపై కుట్ర రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో గంటా శ్రీనివాస్, పెనుమాల నరసింహస్వామి, ఉండపల్లి గణేష్, గుద్దటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

క్యాంపస్ సెలక్షన్స్‌లో డీఎన్నార్ విద్యార్థుల ప్రతిభ



క్యాంపస్ సెలక్షన్స్‌లో ఉద్యోగాలు సాధించిన డీఎన్నార్ కళాశాల విద్యార్థులు

భీమవరం: డీఎన్నార్ కళాశాలలో నిర్వహించిన క్యాంపస్ సెలక్షన్స్‌లో 165 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ బీఎస్ శాంతకుమారి మంగళవారం చెప్పారు. వీరిలో ఎంఎస్ఎన్ ల్యాబ్‌కు18 మంది, అరబిందో ల్యాబ్‌కు 33 మంది, హెటిరో డ్రగ్స్‌కు 10 మందితోపాటు ఇతర కంపెనీల్లో 104 మంది ఎంపికయ్యారన్నారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు గోకరాజు వెంకటనర్సింహరాజు, గాదిరాజు సత్యనారాయణ రాజు(బాబు), ఉపాధ్యక్షుడు గోకరాజు పాండురంగరాజు, పి రామకృష్ణంరాజు తదితరులు అభినందించారు.

అల్లూరి ఆశయ సాధనకు కృషి చేయాలి



అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

భీమవరం: అల్లూరి ఆశయసాధన కోసం నేటి యువత పాటుపడాలని క్షత్రియ సేవాసమితి ఉభయతెలుగు రాష్ట్రాల అధ్యక్ష, కార్యదర్శులు పేరిచర్ల నాగరాజు, నడింపల్లి నానిరాజు అన్నారు. మంగళవారం విప్లవవీరుడు 100వ వర్ధంతి సందర్భంగా భీమవరం పట్టణంలోని అల్లూరి సీతారామరాజు స్మృతివనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. ముందుగా అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి శ్రీనివాసరాజు, క్షత్రియ సేవాసమితి నాయకులు గాదిరాజు సుబ్బరాజు, సీహెచ్ సుబ్రహ్మణ్యంరాజు, యుకే విశ్వనాథరాజు, వబిలిశెట్టి శ్రీవెంకటేశ్వర్లు, సుబ్బరాజు పాల్గొన్నారు.

మేమంతా సిద్ధం యాత్రను విజయవంతం చేయండి

భీమవరం అర్బన్: మండలంలో బుధవారం రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగే మేమంతా సిద్ధం ప్రచార యాత్రను విజయవంతం చేయాలని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు తిరుమాని ఏడుకొండలు తెలిపారు. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొవాలని కోరారు.



ఆక్వా సిరులు.. సంక్రాంతి బరులు

భీమవరం మండలంలోని రొయ్యలసాగు చేస్తున్న చెరువులు

- ఆక్వా రాకతో మారిన భీమవరం ఆర్థిక స్వరూపం
- ఆంధ్రా లాస్‌వెగాస్‌గా ప్రతీతి
- తూర్పు చాళుక్య రాజు భీమ పేరిట నామకరణం
- స్వాతంత్ర్య సంగ్రామంలో రెండో బార్డోలిగా ప్రసిద్ధి

భీమవరం:

క్రీ.శ 9వ శతాబ్దంలో తూర్పు చాళుక్యరాజైన భీమ పేరిట ఈ పట్టణానికి భీమవరమనే పేరు వచ్చిందని ప్రతీతి. పంచారామ క్షేత్రాల్లో ఒకటైన సోమేశ్వర స్వామి ఆలయానికి క్రీ.శ. 912లో వేంగి రెండో చాళుక్య భీముడు ఇక్కడ శంకుస్థాపన చేశాడు. స్వాతంత్ర్య పోరాటంలో పన్నుల సహాయ నిరాకరణ, ఉప్పు సత్యాగ్రహంతో ఈ ప్రాంతం మార్మోగడంతో గాంధీజీ భీమవరాన్ని రెండో బార్డోలిగా పేర్కొన్నారు. బ్రిటీష్ హయాంలో 1832 నుంచి తాలూకా హెడ్ క్వార్టర్‌గా ఉంది. విద్య, వైద్య కేంద్రంగా పేరు ప్రఖ్యాతులు పొందింది. 1980 దశకంలో చేపలు, రొయ్యల సాగు విస్తరించడంతో ఆక్వా హబ్‌గా గుర్తింపు పొందింది. 1912లో గునుపూడి, భీమవరంను విలీనం చేసి భీమవరం పంచాయతీగా మార్చారు. 1948లో మున్సిపాలిటీ ఏర్పడింది.

నియోజకవర్గ స్వరూపం

భీమవరం నియోజకవర్గం గతంలో భీమవరం పట్టణం, భీమవరంరూరల్, పాలకోడేరు మండలాలతో ఉండగా నియోజకవర్గాల పునర్విభజన తర్వాత పాలకోడేరు మండలం ఉండి నియోజకవర్గంలో కలిసింది. పాలకొల్లు నియోజకవర్గంలో ఉన్న వీరవాసరం మండలాన్ని భీమవరంలో కలిపారు. ప్రస్తుతం భీమవరం పట్టణం, భీమవరం రూరల్, వీరవాసరం మండలాలున్నాయి. భీమవరం నియోజకవర్గానికి తూర్పున పాలకొల్లు, పడమర, ఉత్తరాన ఉండి, దక్షిణాన కృష్ణా జిల్లా పెడన నియోజకవర్గాలు సరిహద్దులుగా ఉన్నాయి.

రాజకీయ పోరు

భీమవరం నియోజకవర్గ ప్రజలు ఎప్పుడూ ఒక పార్టీకి పట్టం కట్టలేదు. స్వతంత్ర అభ్యర్థులు కూడా విజయం సాధించారు. 1952లో జరిగిన మొదటి ఎన్నికల్లో కేఎంపీపీ(ప్రజా పార్టీ) అభ్యర్థి భూపతిరాజు సుబ్బరాజు కాంగ్రెస్ అభ్యర్థి నిమ్మగడ్డ సంగయ్యపై 24,128 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 1955, 1962 ఎన్నికల్లో నాచు వెంకట్రామయ్య (కాంగ్రెస్) గెలుపొందారు. 1967 ఎన్నికల్లో భూపతిరాజు విజయకుమార్ రాజు ఇండిపెండెంట్ గెలుపొందగా.. 1972లో ఆయన కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసి విజయం సాధించారు. 1978లో కలిదిండి విజయనర్సింహరాజు కాంగ్రెస్ (ఐ) నుంచి గెలుపొందారు. టీడీపీ ఆవిర్భావంతో 1983, 85 ఎన్నికల్లో పీవీ నర్సింహరాజు పార్టీ అభ్యర్థిగా విజయం సాధించారు. 1989 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి అల్లూరి సుభాష్‌చంద్రబోస్ టీడీపీపై గెలిచారు. 1994, 1999లో టీడీపీ నుంచి పోటీచేసి పీవీ నర్సింహరాజు విజయం సాధించారు. 2004లో గ్రంధి శ్రీనివాస్ (కాంగ్రెస్) 7,905 ఓట్లతో టీడీపీ అభ్యర్థిపై గెలుపొందారు. 2009లో పులపర్తి రామాంజనేయులు (కాంగ్రెస్) ప్రజారాజ్యం అభ్యర్థిపై 22,099 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 2014లో టీడీపీలోకి జంప్ చేసిన పులపర్తి రామాంజనేయులు విజయం సాధించగా. 2019లో వైఎస్సార్ సీపీ అభ్యర్థి గ్రంధి శ్రీనివాస్ జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పై 7,782 ఓట్ల మెజార్టీతో గెలిచారు.

ప్రజాపాలనలో సంక్షేమ ఫలాలు

పథకం	లబ్ధిదారులు	రూ.కోట్లలో
వైఎస్సార్ పెన్షన్ కానుక	59,099	45.67
జగనన్న అమ్మ ఒడి	76,308	40.75
వైఎస్సార్‌చేయూత	30,363	28.59
వైఎస్సార్ ఆసరా	81,163	22.95
వైఎస్సార్ రైతు భరోసా	20,137	9.57
ఇంటి నిర్మాణానికి	3,076	8.61
వైఎస్సార్‌సున్నావడ్డీ (ఏఎ)	54,976	8.29
వైఎస్సార్ కాపు నేస్తం	10,340	7.30
ఉచిత పంటల బీమా	4,564	7.17
జగనన్న విద్యా దీవెన	11,567	5.03
జగనన్న వసతి దీవెన	10,079	3.34
వైఎస్సార్ నేతన్న నేస్తం	456	3.16
వైఎస్సార్ ఈబీసీ నేస్తం	4,608	2.15
వైఎస్సార్ బీమా	65,409	1.14
రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ	6,050	1.01
వైఎస్సార్ వాహన మిత్ర	2,583	కోటి
సున్నా వడ్డీ పంట రుణాలు	6,904	0.31

ఇతర పథకాలు.........

పథకం	లబ్ధిదారులు	రూ.కోట్లలో
జగనన్న చేదోడు	3,664	45.05 లక్షలు
వైఎస్సార్ ఆరోగ్య శ్రీ	1,108	95.74 లక్షలు
తెల్లరేషన్ కార్డుదారులకు		
కోవిడ్ సాయం	69,341	83.62 లక్షలు
వైఎస్సార్ ఆరోగ్య ఆసరా	21,394	31.54లక్షలు
వైఎస్సార్ మత్స్యకార భరోసా	313	14.13 లక్షలు
అగ్రిగోల్డ్	2,592	11.80 లక్షలు
వైఎస్సార్ లా నేస్తం	74	9.93 లక్షలు
వైఎస్సార్ కళ్యాణమస్తు,		
షాదీతోఫా	39	9.14 లక్షలు
అర్చకులు/ఇమాంలు/		
పాస్టర్లకు సాయం	179	4.13లక్షలు
జగనన్న విదేశీ విద్యా దీవెన	80	2.50 లక్షలు
మొత్తం	5,46,466	199.07కోట్లు

నియోజకవర్గ ప్రత్యేకతలు

- భీమవరంలోని సోమేశ్వరస్వామి దేవాలయానికి ప్రతి కార్తీకమాసంలో రాష్ట్రం నుంచే గాకుండా ఇతర రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు తరలివస్తారు. పట్టణ నడిబొడ్డున ఉన్న మావుళ్లమ్మ ఆలయం ఎంతో ప్రసిద్ధి పొందింది. సినీ, రాజకీయ ప్రముఖులు అమ్మవారి దర్శనానికి వస్తుంటారు.
- సంక్రాంతి సంబరాలకు భీమవరం కేరాఫ్ అడ్రస్, మూడు రోజులు దాదాపు రూ.200 కోట్ల వరకూ కోడిపందేలు జరుగుతాయని అంచనా. గత మూడు దశాబ్దాలుగా భీమవరం ఆక్వా హబ్ మారిపోయింది. వేలాది ఎకరాల్లో రొయ్యలు, చేపలు సాగు చేస్తున్నారు. హైదరాబాద్ స్థాయి కార్పొరేట్ వైద్యం అందుబాటులో ఉండడంతో కృష్ణా, తూర్పుగోదావరి జిల్లాల ప్రజలు ఇక్కడికి వస్తుంటారు. ఇంజినీరింగ్, డెంటల్, ఫార్మసీ, పాలిటెక్నిక్ కళాశాలలు అందుబాటులో ఉండడంతో విద్యాకేంద్రంగా విరాజిల్లుతోంది.



నాన్ డీబీటీ పథకాల లబ్ధి.......

పథకం	లబ్ధిదారులు	లబ్ధి(రూ.,కోట్లలో)
జగనన్న తోడు	9,676	5.81
వైఎస్సార్ సంపూర్ణ పోషణ	24,045	2.92
జగనన్న గోరు ముద్ద	3,890	–
జగనన్న విద్యాకానుక	76,842	3.62
ఇళ్లస్థలాలు(భూసేకరణ,పరిహారం చెల్లింపు)	9,740	9.62
మొత్తం	1,24,193	21.97



భీమవరం పట్టణం



సంక్రాంతి సందర్భంగా కోడిపందాల దృశ్యం

ఓటర్ల వివరాలు

జనాభా నియోజకవర్గంలో 1952లో: 65,053

ఓటర్లు: 2,53,116

పురుషులు: 1,22,790

మహిళలు: 1,30,2753

థర్డ్ జెండర్: 51



నియోజకవర్గ సమాచారం....

సచివాలయాలు	40
వెటర్నరీ ఆస్పత్రులు	10
విలేజ్‌హెల్త్ క్లినిక్‌లు	4
ఎంఎస్ఎంఈలు	40
రైతు భరోసా కేంద్రాలు	40
ఆర్బీకేల్లో వెటర్నరీ కేంద్రాలు	17

అవార్డులు: భీమవరం మున్సిపాలిటీకి 2021లో కేంద్ర ప్రభుత్వ స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డు

అంజిబాబును పరిచయం చేసిందే నేను

- మున్సిపల్ ఛైర్మన్‌గా పోటీ చేస్తానని చెప్పి మోసం చేశాడు
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం(ప్రకాశం చౌక్): భీమవరంలో అంజిబాబును రాజకీయాల్లోకి పరిచయం చేసిందే తానేనని, ఈరోజు అతను నన్ను తరిమికొడతాననడం హాస్యాస్పదంగా ఉందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం భీమవరం బుల్లియన్ ధర్మకాట అసోసియేషన్ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ అంజిబాబు వైఖరిపై మండిపడ్డారు. అంజిబాబు గొల్లపాలెం నుంచి పారిపోయి భీమవరం వచ్చాడన్నారు. అసలు అంజిబాబు భార్యను మున్సిపల్ చైర్మన్‌గా పెట్టడానికి నేను ప్రయత్నం చేస్తే పోటీ చేస్తానని హామీ ఇచ్చి తర్వాత టీడీపీ నాయకులతో కలిసి నన్ను, కార్యకర్తలను మోసం చేశాడని గ్రంధి శ్రీనివాస్ గుర్తు చేశారు. చినఅమిరంలో మంచినీటి పథకం పేరిట రైతులకు మాయ మాటలు చెప్పి మోసం చేసి అడ్డదారిలో తక్కువ ధరలకే 50 ఎకరాల భూములు కాజేసి మంచినీటి పథకం ఏమి పెట్టకుండా చేపల చెరువుల చేసుకున్నాడన్నారు. అదే పని వీరవాసరం మండలంలో చేయడానికి ప్రయత్నిస్తే రైతులు అంజిబాబు మోసం గ్రహించి భూములు ఇచ్చేది లేదని గట్టిగా చెప్పడం జరిగిందన్నారు. అలాంటి వ్యక్తి నాపై విమర్శలు చేయడం ఆశ్చర్యంగా ఉందన్నారు. అంజిబాబు హయంలో ఏం అభివృద్ధి జరిగిందో, నా హయంలో ఏం అభివృద్ధి జరిగిందో భీమవరం నియోజకవర్గ ప్రజలకు పూర్తి అవగాహన ఉందన్నారు. నేను భీమవరంలో చేసిన శాశ్వత అభివృద్ధి పనులు ల్యాండ్ మార్కులా కన్పిస్తున్నాయన్నారు. అంజిబాబు ల్యాండ్ మార్క్ పనులు చేయలేదు కానీ అతను ల్యాండ్స్ సంపాదించుకొవడానికే అధికారాన్ని వాడుకున్నాడని విమర్శించారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధే లక్ష్యంగా పనిచేసిన తనను భీమవరం ప్రజలు మరోసారి ఆశీర్వదించాలని కోరారు. బులియన్ ధర్మకాట కార్మికులకు అన్ని విధాల అందుబాటులో ఉంటా అని అన్నారు. అసోసియేషన్ అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గూడూరి జగదీష్, తోట భోగయ్య, కామన నాగేశ్వరరావు, కురిశెట్టి కాశి, బులియన్ ధర్మకాట అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరిక



టీడీపీ నుండి వైఎస్సార్ సీపీలో చేరిన నాయకులు, కార్యకర్తలతో పీవీఎల్

కాళ్ళ: యువత అంతా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంటే ఉన్నారని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ నరసింహరాజు అన్నారు. ఆకివీడు మండలం చెరుకుమిల్లి గ్రామంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు 50 మంది మంగళవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. పెదఅమిరంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పీవీఎల్ వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పీవీఎల్ మాట్లాడుతూ ఎవరినీ ప్రలోభపెట్టి పార్టీలోనికి ఆహ్వానించడం లేదని, జగన్ పాలన, సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై వివిధ పార్టీల నుండి వైఎస్సార్‌సీపీలో చేరుతున్నారని స్పష్టం చేశారు. పార్టీ బలోపేతానికి పనిచేసిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం లభిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో చెరుకుమిల్లి సర్పంచ్ నందమూరి ప్రకాష్, నాయకులు మంతెన వెంకట సునీల్‌కుమార్‌వర్మ, మంతెన సీతారామరాజు, కడిదల సాల్మన్‌రాజు, కమతం కాంతారావు, గ్రామ ఉపసర్పంచ్ కేవీఎల్ వర్మ, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఇన్‌పుట్ సబ్సిడీ కోసం రైతుల ఎదురు చూపులు

పాలకోడేరు: చంద్రబాబు ఎన్నికల కమిషనర్‌కు ఫిర్యాదుతో రైతుల ఇన్‌పుట్ సబ్సిడీ ఆగిపోవడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. సమయానికి రావాల్సిన ఇన్‌పుట్ సబ్సిడీని అడ్డుకున్న చంద్రబాబుపై రైతులు ఆగ్రహావేశాలు చెందుతున్నారు. విస్సాకోడేరు గ్రామంలో సర్పంచ్ బొల్లా శ్రీను ఆధ్వర్యంలో కొద్దిసేపు నిరసన తెలిపారు. ఈ నిరసనలో బొల్లా శ్రీనివాస్, వెంకట్రావు, పి. చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథి సీఎం జగన్



పాతాళమెరకలో వైఎస్సార్ సీపీ నాయకుల ప్రచారం



మహదేవపట్నంలో ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం



మాట్లాడుతున్న సంచార జాతుల కార్పొరేషన్ చైర్మన్ పెంద్ర వీరన్న

కాళ్ళ: సంక్షేమ సారథి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రలంతా అండగా నిలవాలని వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు సాగిరాజు హరివర్మ, వేంపాడు మాజీ సర్పంచ్ వీరమల్లు బోసు కోరారు. కాళ్ళ మండలం వేంపాడు, పాతాళమెరక గ్రామాల్లో మంగళవారం వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా పీవీఎల్ నరసింహరాజును, ఎంపీగా గూడూరు ఉమాబాలను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కేఎస్ఆర్‌కే రాజు, బద్రి,బుద్దన రవితేజ, చిలుకూరి శ్రీనివాసరాజు, మంతెన చంటిరాజు, వీరమల్లు చినగంగయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

దూసుకుపోతున్న వైఎస్సార్ సీపీ

ఉండి: ఎన్నికల ప్రచార పర్వంలో మండలంలో వైఎస్సార్ సీపీ దూసుకుపోతోంది. ఆయా గ్రామాల నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించి మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించాలని కోరుతున్నారు. టీడీపీ నాయకులు తమ పాలనలో పలానా జరిగింది అని చెప్పుకునేందుకు లేక అబద్ధపు ప్రచారాలతో రోడ్ షోలు మాత్రమే నిర్వహిస్తున్నారు. మంగళవారం మహదేవపట్నం, చినపుల్లేరు తదితర గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంటింటికీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ చేసిన వైఎస్సార్‌సీపీకి మాత్రమే ఓటు అడిగే హక్కు ఉందని అన్నారు. సర్పంచ్ పెన్మత్స సావిత్రమ్మ రామరాజు, ముదునూరి సుబ్బరాజు, వేగేశ్న రాంబాబురాజు, దండా రమేష్, బాలం తులసీ, కడలి శ్రీను, గుత్తుల కృష్ణ,భాను తదితరులు పాల్గొన్నారు.

ఆకివీడు మండలంలో...

ఆకివీడు: సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డినే సీఎంగా గెలిపించాలని కోరుతూ పలు వార్డుల్లో వైఎస్సార్ సీపీ నాయకులు మంగళవారం ప్రచారం చేశారు. స్థానిక పిల్లల మర్రి అగ్రహారంలోనూ, సాలిపేటలో ఇంటింటికీ తిరిగి బ్యాలెట్ బాక్సులో 2వ నెంబర్ వద్ద ఫ్యాన్ గుర్తు వద్ద బటన్ నొక్కాలని విజ్ఞప్తి చేశారు. సాలిపేటలో వార్డు ఇన్‌ఛార్జి తిప్పా దుర్గాభవానీ, అగ్రహారంలో ఇన్‌చార్జి జోగి నాగరాజు, స్థానిక ధర్మాపుర అగ్రహారంలో కౌన్సిలర్ కటికతల జాన్ వెస్లీ, పార్టీ నాయకుడు సువర్ణరాజుల ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం చేశారు.

ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయండి

ఆకివీడు: సంచార జాతులుగా జీవిస్తున్న మనకు గుర్తింపు నుంచి ఇళ్ల స్థలాలు, అమ్మ ఒడి ఇతర ప్రభుత్వ పథకాలు అందజేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మరోసారి సీఎం అయ్యే విధంగా ప్రతి సంచారి జీవి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని సంచార జాతుల కార్పొరేషన్ చైర్మన్ పేంద్ర వీరన్న పిలుపునిచ్చారు. స్థానికంగా నివసిస్తున్న చెంచులు, తెలగపాముల కులస్తులను మంగళవారం ఆయన కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి మాట్లాడుతూ జగనన్న పథకాలు పేదలకు, అట్టడుగు వర్గాలకు ఎంతగానో తోడ్పడుతున్నాయని చెప్పారు. కౌన్సిలర్ జిల్లా పెద్దిరాజు, గేదల అప్పారావు, దొడ్డి జగదీష్, జోగి నాగరాజు, సందా కేశవరావు, ఎస్టీ సంఘ నాయకులు సాలా అశోక్ ఉన్నారు.

ప్రతిపక్షాల కుట్రలను తిప్పికొట్టాలి

పాలకోడేరు: ప్రజాసంక్షేమ పాలన కొనసాగిస్తున్న వైఎస్సార్ సీపీని ఓడిచేందుకు ప్రతిపక్షాలు చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని, మరోసారి వైఎస్సార్ సీపీకి పట్టం కట్టాలని పెన్నాడ మాజీ సర్పంచ్ మంతెన సుబ్రహ్మణ్యంరాజు పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన పెన్నాడ గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు మంతెన నారాయణరావు, వైస్ ఎంపీపీ ఆదాడ లక్ష్మీ తులసి, ఎంపీటీసీ ఆరేపల్లి పెద వెంకటస్వామి, పాంద్రంకి శ్రీను, ఇంటి బాబులు, నాగలక్ష్మి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.